వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

VC NEWS

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ శనివారం 07 నవంబర్ 2026

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:04 సంచిక: 152

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



మెట్రో పాస్ ధరకు కత్తెర..

ప్రయాణికులకు సర్కారు తీపి ఖబర్!

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కాంగ్రెస్ సంస్థాగత బలాన్ని చాటుకునేందుకు ముఖ్యమైన అవకాశమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగుతూ ఎన్నికల సన్నాహాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు.



2034 వరకు తెలంగాణలో కాంగ్రెస్ శకం

- సంక్షేమ పాలనతో కాంగ్రెస్‌కు పెరుగుతున్న ప్రజాదరణ
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఐక్యంగా కదలాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- సూర్యాపేట సభలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

తెలంగాణలో 2024లో మొదలైన కాంగ్రెస్ శకం 2034 వరకు కొనసాగుతుందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని, వాటి ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్‌కు మద్దతు పెరుగుతోందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.వరంగల్--ఖమ్మం--నల్లగొండ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఎన్నికల సన్నాహాల్లో భాగంగా సూర్యాపేటలో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి ప్రసంగించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.అర్హులైన కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేయడం ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్లో ఒక మైలురాయి అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్థికంగా బలహీనమైన కుటుంబాలకు నాణ్యమైన ఆహారాన్ని అందుబాటులోకి తెచ్చిన ఈ కార్యక్రమం, వారి ఆహార భద్రతను

మిగతా 2లో



3లో

మైనార్టీల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట

విద్య, సంక్షేమంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యం

ఓల్డ్ సిటీ అభివృద్ధికి భారీగా నిధుల కేటాయింపు

హజ్‌హౌస్ పక్కన అసంపూర్తి భవన నిర్మాణానికి రూ.25 కోట్లు

మైనార్టీ విద్యార్థులకు విదేశీ విద్యా అవకాశాలు మరింత విస్తృతం: ఉప



3లో

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ - 2026

విజయవంతానికి ఆటోమోటివ్, ఈవీ రంగాల్లో పెట్టుబడులే లక్ష్యంగా కార్యాచరణ

నవంబర్11 న సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఆటోమోటివ్, ఈవీ రంగం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ తొలి సమావేశం

- తెలంగాణలో ఆటోమోటివ్, ఈవీ రంగాలకు చెందిన కంపెనీల పెట్టుబడులు, కొత్త ప్రాజెక్టులు, విస్తరణ ప్రణాళికలను తెలుసుకోవడం.

- ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ - 2026తో పాటు నిర్వహించే ఇన్వెస్ట్‌మెంట్ ఎక్స్‌పోలో ప్రముఖ కంపెనీలు చురుకుగా పాల్గొనేలా ఆహ్వానించడం.



ఇది అనావృష్టి కాదు.. రేవంత్ వృష్టి

రాజకీయాలు మాని.. తక్షణ సహాయం ప్రకటించాలి

మహారాష్ట్ర, కర్ణాటక మాదిరిగా ఎకరానికి రూ.5 వేలు అందించాలి

మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్

బండి... కరీంనగర్ మహా పాదయాత్రకు నేనే వస్తా

చట్ పూజ తరువాత కరీంనగర్ వస్తా

కరీంనగర్ శ్రేణుల జోష్ చూడాలని ఉంది

కేంద్ర మంత్రి బండి సంజయ్ తో నితిన్ నబీ

రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై చర్చ

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం న్యూఢిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాజ్యాంగబద్ద సంస్థలపై కాంగ్రెస్, ఇండీ కూటమి చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొడుతూ సర్ విషయంలో వాస్తవాలను ప్రజల ముందుంచేందుకు కరీంనగర్ లో చేపడుతున్న 'మహా పాదయాత్ర'కు తానే స్వయంగా వస్తానని ఈ సందర్భంగా బండి సంజయ్ కు నితిన్ నబీ చెప్పారు.వాస్తవానికి ఈనెల 5న కరీంనగర్ రావాల్సి ఉన్నప్పటికీ, ఇతర కార్యక్రమాల్లో బిజీగా ఉన్నందున



రాలేకపోయానన్నారు. ఈసారి 'చట్ పూజ' అనంతరం తప్పకుండా కరీంనగర్ వచ్చి మహా పాదయాత్రలో పాల్గొంటానని చెప్పారు. కరీంనగర్ లో కాషాయ శ్రేణుల జోష్ ను చూస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణలో పార్టీ బలోపేతం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపైనా నితిన్ నబీన్ బండి సంజయ్ తో చర్చించారు.

ఐదు పట్టణాల్లో ఇందిరమ్మ ఇళ్లకు గ్రీన్ సిగ్నల్.. పేదోళ్లకు డబుల్ ధమాకా!

రూ.204 కోట్లతో 2,400 ఫ్లాట్లు.. ఒక్కో ఇంటిపై రూ.5 లక్షల సర్కారు సబ్సిడీ!

హైదరాబాద్, నవంబర్ 06



:తెలంగాణ సర్కారు ఇందిరమ్మ ఇళ్ల టవర్స్ పథకాన్ని మరో ఐదు పట్టణాలకు ఎక్స్‌టెండ్ చేసింది. నిజామాబాద్, వరంగల్, హన్మకొండ, నల్గొండ, మహబూబ్‌నగర్‌లో 480 చొప్పున మొత్తం 2,400 ఫ్లాట్లకు జీవో జారీ చేసింది. జీ ప్లస్ ఫైవ్ విధానంలో నిర్మాణాలు చేపట్టనుంది. ఒక్కో ఫ్లాట్ ఖర్చు రూ.8.50 లక్షలు కాగా, అర్హులకు రూ.5 లక్షల సబ్సిడీ, లబ్ధిదారుల వాటా గరిష్ఠంగా రూ.3.50 లక్షలు. మొత్తం ప్రాజెక్టుకు రూ.204 కోట్లు కేటాయించింది. దరఖాస్తులు, అర్హతలు, లాటరీ బాధ్యతలు హౌసింగ్ బోర్డుకు అప్పగించింది.



2లో..

ఓటరు లిస్టులో పేరు లేదా.. నో టెన్షన్.. మరో ఛాన్స్ ఉంది!



2లో..

భారత్‌కు రష్యా దోస్తీ.. ఇజ్రాయెల్ భరోసా.. సర్వేలో ఆసక్తికర సంగతులు!



2లో..

అమెరికా నగరాల్లో సోషలిస్టుల జోరు.. ట్రంప్ సాబ్ ఘాటు ఫైరు!

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...

2034 వరకు తెలంగాణలో కాంగ్రెస్ శకం



బలోపేతం చేయడంతోపాటు గౌరవప్రదమైన జీవనానికి తోడ్పడుతోందని వివరించారు.

కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన ఆందోళనలు, సాగునీటి సవాళ్ల మధ్య కూడా రాష్ట్రంలో గణనీయమైన వరి ఉత్పత్తి నమోదైందని మంత్రి తెలిపారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వ్యవసాయ రంగంలో ఎదురయ్యే సవాళ్లను దృష్టిలో ఉంచుకుని రైతుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు, నీటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని చెప్పారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కాంగ్రెస్ సంస్థాగత బలాన్ని చాటుకునేందుకు ముఖ్యమైన అవకాశమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగుతూ ఎన్నికల సన్నాహాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డికి నియోజకవర్గ పరిధిలోని పట్టభద్రులు మద్దతునిచ్చి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

సమావేశంలో కాంగ్రెస్ ఎంపీలు కె. రఘువీర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతిరెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , టూరిజం మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, గ్రంథాలయం చైర్మన్ వి రామారావు, మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఫ్లెక్సీ లో ఫోటో లేదని వేనారెడ్డి వర్గీయుల గోల

ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కొరకు సూర్యాపేట జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన సమావేశం వేదిక పైన పెట్టిన ఫ్లెక్సీ లో సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి ఫోటో ముద్రించ లేదు దీనితో వేనా రెడ్డి అభిమానులు మా నాయకుడి ని అవమాన పరిచ్చారని ఘర్షణ కు దిగారు. దింతో కొంత సేపు సమావేశం స్థలం లో ఘర్షణ వాతావరణం ఏర్పడింది ఇరువర్గాల కార్యకర్తలు నెట్టుకోవడంతో పోలీసులు వారించారు. దింతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కల్పించుకొని సర్ది చెప్పడం తో సమావేశం సాపిగా జరిగింది.



ఇది అనావృష్టి కాదు.. రేవంత్ వృష్టి



సంగారెడ్డి,:రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండిపోవడానికి ప్రకృతి వైపరీత్యాల కంటే ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణమని, రాష్ట్రంలో ఉన్నది అతివృష్టి, అనావృష్టి కాదని రేవంత్ వృష్టి అని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సంగారెడ్డి జిల్లా హత్నూర, మెదక్ జిల్లా చిలప్‌చెడ్ గ్రామాల్లో ఎండిపోయిన వరి పంటలను పరిశీలించిన అనంతరం హత్నూర మండలం నస్తీపూర్‌లో ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, సునీతా లక్ష్మారెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.“దేవాదుల ప్రాజెక్టులో 50 నుంచి 60 టీఎంసీల నీటిని ఎత్తిపోసే అవకాశమున్నా ప్రభుత్వం 18 టీఎంసీలే ఎత్తిపోసింది. మిగతా గోదావరి జలాలను ఆంధ్రాకు వదిలిపెట్టింది. సీఎం రేవంత్‌రెడ్డి నీళ్లు విడిచిపెడితే కింద అక్కడి ఏపీ సీఎం చంద్రబాబునాయుడు పట్టిసీమలో మోటార్లు నడిపి నీళ్లను ఒడిసి పట్టుకున్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం మహబూబ్‌నగర్ జిల్లాను అనుకుని ప్రవహించే కృష్ణానదిలో శ్రీశైలం ప్రాజెక్టులో నిండుగా నీళ్లున్నా 5 మోటార్లను 24 గంటలు నడిపి 60 టీఎంసీలు ఎత్తిపోసే అవకాశమున్నా.., కేవలం 2-3 మోటార్లను నడిపి 13-14 టీఎంసీలే ఎత్తిపోశారు. పక్కనే ఉన్న పాలమూరు పంటలు ఎండబెట్టి 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న చంద్రబాబు కుప్పం నియోజకవర్గానికి నీళ్లు పారించారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఆధారాలతో సహా ఈ విషయాన్ని నిరూపిస్తాం.



ఓటరు లిస్టులో పేరు లేదా.. నో టెన్షన్.. మరో ఛాన్స్ ఉంది!

వెబ్ డెస్క్, నవంబర్ 06:

ఓటర్లకు కేంద్ర ఎన్నికల సంఘం గుడ్ న్యూస్ చెప్పింది. ఎస్ఐఆర్ ముసాయిదా జాబితాలో పేరు గల్లంతైన అర్హులకు తుది జాబితాలో చేరేందుకు మరో అవకాశం కల్పించింది. గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించినట్లు పొరపాటు నమోదు, డూప్లికేట్ పేర్లతో తొలగించినవారు నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవచ్చు. పోలింగ్ కేంద్రాలు, స్థానిక సంస్థల కార్యాలయాల్లో జాబితాలు ప్రదర్శించనున్నారు. ఓటు హక్కు మిస్ కాకుండా ఇప్పుడే అలర్ట్ అవ్వాలె!



సోనియా ఓటరు కార్డు వివాదం.. నవంబర్ 18కు కోర్టు వాయిదా!

వెబ్ డెస్క్, నవంబర్ 06

: సోనియా గాంధీ పౌరసత్వం కంటే ముందే ఓటరు జాబితాలో పేరు నమోదైందన్న వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఫిర్యాదుదారుడికి అదనపు ఆధారాలు సమర్పించేందుకు అనుమతించింది. 1980 ఓటరు జాబితాలో పేరు చేరిందని, 1983లో పౌరసత్వం పొందారని ఫిర్యాదుదారు ఆరోపిస్తున్నారు. సోనియా తరపు న్యాయవాదులు ఈ ఆరోపణలను రాజకీయ ప్రేరేపితమైనవిగా ఖండించారు. తదుపరి విచారణ నవంబర్ 18కు వాయిదా పడింది.



మెట్రో పాస్ ధరకు కత్తెర..

ప్రయాణికులకు సర్కారు తీపి ఖబర్!

హైదరాబాద్, నవంబర్ 06:

హైదరాబాద్ ప్రయాణికులకు ప్రభుత్వం దీపావళి గిఫ్ట్ ఇచ్చింది. మెట్రో, ఆర్టీసీ ఉమ్మడి నెలవారీ పాస్ ధర రూ.8,500 నుంచి రూ.4 వేలకు తగ్గించింది. రోజువారీ పాస్ రూ.400 నుంచి రూ.275కు దించింది. నవంబర్ 8 నుంచి కొత్త ధరలు అమల్లోకి వస్తాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఒకే కార్డు.. రెండు ప్రయాణాలు.. జేబుకు తక్కువ భారం.. పబ్లిక్ ట్రాన్స్‌పోర్టుకు ఎక్కువ ఆదరణ..

భారత్‌కు రష్యా దోస్తీ.. ఇజ్రాయెల్ భరోసా.. సర్వేలో ఆసక్తికర సంగతులు!

వెబ్ డెస్క్, నవంబర్ 06:



అంతర్జాతీయ సంక్షోభాల్లో భారత్‌కు అండగా నిలిచే దేశాలపై నిర్వహించిన సర్వే ఆసక్తికరంగా మారింది. ఇండియా-ఇజ్రాయెల్ సెంటర్ అధ్యయనంలో రష్యా తొలి స్థానంలో నిలవగా, ఇజ్రాయెల్‌కు కూడా భారీ మద్దతు లభించింది. రక్షణ, సాంకేతికత, వ్యవసాయ రంగాల్లో ఇజ్రాయెల్ సహకారమే ఈ నమ్మకానికి కారణమని సర్వే వెల్లడించింది. అమెరికా, ఫ్రాన్స్, యూఏఈ, సింగపూర్ కంటే ఇజ్రాయెల్‌పై విశ్వాసం ఎక్కువగా ఉందని అధ్యయనం పేర్కొంది.

నీళ్లున్నా ఎత్తలేరు..

రేవంత్ సర్కారుపై హరీష్ రావు ఫైర్!

హైదరాబాద్, నవంబర్ 06:



రాష్ట్రంలో కరువు ప్రకృతి తెచ్చింది కాదు.. కాంగ్రెస్ సర్కారు తెచ్చిందంటూ హరీష్ రావు ఘాటు విమర్శలు చేశారు. ఇది అతివృష్టి, అనావృష్టి కాదు.. రేవంత్ వృష్టి అంటూ సెటైర్ వేశారు. దేవాదులలో 60 టీఎంసీలు ఎత్తే అవకాశం ఉన్నా 18 టీఎంసీలకే పరిమితమయ్యారని ఆరోపించారు. శ్రీశైలం నీళ్లను వాడుకోవడంలోనూ ఫెయిల్ అయ్యారని మండిపడ్డారు. రేపటి అసెంబ్లీలో ఆధారాలతో సర్కారు వైఫల్యాలు బయటపెడతామని హెచ్చరించారు.

బతికుండగానే స్మశానానికి.. రాకేష్ కుటుంబానికి ఆశ్రయం కరువు!

వెబ్ డెస్క్, నవంబర్ 06:

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మానవత్వాన్ని ప్రశ్నించే ఘటన కలచివేస్తోంది. తీవ్ర అనారోగ్యంతో ప్రాణాలతో పోరాడుతున్న రాకేష్‌కు అద్దె ఇంట్లో ఆశ్రయం నిరాకరించడంతో కుటుంబం వేములవాడ వైకుంఠధామానికి చేరింది. అక్కడే అతడికి ఆశ్రయం కల్పించి సేవలు చేస్తున్నారు. బతికుండగానే స్మశానంలో బతుకుబండిని లాగాల్సి వస్తోందంటూ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. మెరుగైన వైద్యం, నివాసం, ఆర్థిక సాయం అందించాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను వేడుకుంటున్నారు.



ప్రభుత్వ ఆదాయ లక్ష్యాలను సాధించాలి

ప్రభుత్వానికి అదనపు ఆదాయం సమకూరేలా చర్యలు చేపట్టాలన్నారు. పారిశ్రామిక యూనిట్ల దరఖాస్తుల పరిష్కారానికి వారాలవారీగా లక్ష్యాలను నిర్ణయించి, సంబంధిత అధికారులకు బాధ్యతలను అప్పగించాలన్నారు. మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో ల్యాండ్ పూలింగ్, భవిష్యత్ అవసరాలకు భూముల లభ్యతపై ఈ సందర్భంగా చర్చించారు. భవిష్యత్తులో ప్రభుత్వ ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి అవసరమైన భూములను ముందుగానే గుర్తించాలని భట్టి సూచించారు. ల్యాండ్ పూలింగ్ ప్రక్రియపై పారదర్శకమైన విధానాన్ని రూపొందించాలన్నారు. హెచ్ఎండీఏ, టీజీఐఐసీ పరిధిలోని భూముల అభివృద్ధి, వేలం ద్వారా ఆదాయ సమీకరణకు ఉన్న అవకాశాలను కూడా సమీక్షించారు. భూముల వివరాలు, లేఅవుట్ల ప్రస్తుత స్థితి, వేలానికి సిద్ధంగా ఉన్న ప్లాట్లు, ముందస్తు ఏర్పాట్ల పురోగతి తదితం.



పోలీసోళ్ల హెల్త్‌కు డిజిటల్ కవచం..

ఫిట్ కాప్‌తో ఫిట్‌నెస్ పహారా!

హైదరాబాద్, నవంబర్ 06:

డ్యూటీ టెన్షన్లలో ఆరోగ్యం మరిచిపోతున్న పోలీసులకు గుడ్ న్యూస్.. డీజీపీ సీవీ ఆనంద్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఫిట్ కాప్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రత్యేక యాప్‌లో 90 వేల మందికి పైగా పోలీసుల ఆరోగ్య వివరాలు నమోదు చేయనున్నారు. షుగర్, బీపీ, బరువు, జీవనశైలి ఆధారంగా ఆరోగ్య ముప్పును గుర్తించి వైద్య సాయం, కౌన్సెలింగ్ అందిస్తారు. పోలీసోళ్లు ఫిట్‌గా ఉంటేనే ప్రజలకు సేవలు హిట్ అన్నదే లక్ష్యం!



వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...



మైనార్టీల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట

మైనార్టీల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, వారి సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధితో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని ఓల్డ్ సిటీ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ అవసరమైన నిధులు వెచ్చిస్తోందని తెలిపారు. మైనార్టీ విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించడంతో పాటు వారి భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పేర్కొన్నారు. గత అసెంబ్లీ సమావేశంలో మైనార్టీల అభ్యున్నతి గురించి సమీక్ష నిర్వహిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇచ్చిన హామీలో భాగంగా శుక్రవారం ప్రజాభవన్‌లో మైనార్టీ సంక్షేమ శాఖపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ తో కలిసి నిర్వహించిన ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ మైనార్టీల విద్యాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, విద్యాసంస్థల నిర్మాణాలు, స్టడీ సర్కిళ్ల ఏర్పాటు, ఓల్డ్ సిటీ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సమగ్రంగా చర్చించారు. మైనార్టీలకు విద్యా అవకాశాలను మరింత విస్తృతం చేసేందుకు నిధుల విడుదలలో ఎలాంటి జాప్యం, ఆంక్షలు ఉండబోవని భరోసా ఇచ్చారు.నాంపల్లిలోని హజ్‌హౌస్ పక్కన కొన్నేళ్లుగా అసంపూర్తిగా నిలిచిపోయిన బహుళ అంతస్తుల భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. వివిధ రహదారుల విస్తరణ పనుల కోసం వినియోగించిన వక్ఫ్ భూములకు సంబంధించి జీహెచ్ఎంసీ నుంచి వక్ఫ్ బోర్డుకు రావాల్సిన నిధుల్లో రూ.25 కోట్లను ఈ భవన నిర్మాణం కోసం కేటాయించాలని ఆదేశించారు. నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ భవనంలో మైనార్టీ విద్యార్థుల కోసం స్టడీ సర్కిల్‌తో పాటు మైనార్టీ సంక్షేమ శాఖకు చెందిన వివిధ కార్యాలయాలను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల మూడో రోజు ధర్నా!

మూడో వేతన సవరణ అమలు చేయాలి.. పెన్షన్ రివిజన్ చేపట్టాలి. ,ఏయూఏబీ జిల్లా కన్వీనర్ ఈవీఎల్ నారాయణ.

వేగుచుక్క న్యూస్,నిజామాబాద్:



బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు మూడో వేతన సవరణ అమలు చేయాలనీ, పెన్షన్ రివిజన్ చేపట్టాలనీ ఏయూఏబీ జిల్లా కన్వీనర్ ఈవీఎల్ నారాయణ డిమాండ్ చేశారు. ఏయూ--ఏబీ కేంద్ర నాయకుల పిలుపు మేరకు బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు, అధికారులు, పెన్షనర్లు చేపట్టిన ఆందోళనలో భాగంగా మూడో రోజు ధర్నా కార్యక్రమాన్ని శుక్రవారం నిజామాబాద్ గాంధీచౌక్‌లోని సంచార్ భవన్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు మనోజ్, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల నాయకులు, రిటైర్డ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దయా రాధాకిషన్ హాజరై తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా మిషన్ భగీరథలో పనిచేసి పదవీ విరమణ పొందిన సిరుప లింగం తన పాటలతో కార్యక్రమంలో పాల్గొన్న వారిని అలరించారు.ఈ సందర్భంగా ఈవిల్ నారాయణ మాట్లాడుతూ, బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు మూడో వేతన సవరణను వెంటనే అమలు చేయాలని, పెన్షనర్లకు పెన్షన్ రివిజన్ చేపట్టాలని, అఫర్టబిలిటీ కండిషన్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సందీప్ రాటి, రాజేందర్, సాయన్న, బాల దుర్గయ్య, చంద్రశేఖర్, సాయిలు, హనుమాన్ సింగ్, అనురాధ, లతతో పాటు సుమారు 60 మంది ఉద్యోగులు, అధికారులు, పెన్షనర్లు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్‌తో ఎమ్మెల్యే భేటీ.

వేగుచుక్క న్యూస్: నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో భేటీ అయ్యారు. ఆయా శాఖల వారిగా కొనసాగుతున్న పనులపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా ఆర్‌అండ్ బీ, పబ్లిక్ హెల్త్, కార్పొరేషన్, మహిళా శిశు సంక్షేమ శాఖ తదితర ఉన్నతాధికారులతో ఆయా పనుల పురోగతి తెలుసుకున్నారు. అంగన్వాడీ లో శాశ్వత భవనాలు, రాజీవ్ గాంధీ విగ్రహం నుంచి రోడ్డు పనులు, కళాభారతి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ఇంటిగ్రేటెడ్ పాఠశాల కు స్థలసేకరణ తదితర అంశాలపై చర్చించడం జరిగింది.జిల్లా కలెక్టర్ తో ఎమ్మెల్యే భేటీ.

అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు.

-అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...



వేగుచుక్క న్యూస్, నిజామాబాద్: నగరంలోని అన్ని డివిజన్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని 17, 19వ డివిజన్ల లో శుక్రవారం రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇటీవల నిర్వహించిన కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో ప్రతి డివిజన్ కు 20 లక్షల కేటాయించిన విషయం తెలిసిందేనన్నారు. ఆ నిధులతో ప్రతి డివిజన్లో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ తో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి ఇందూరు అభివృద్ధి పై చర్చించానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన మూడేళ్లలో ఎమ్మెల్యే ఫండ్ ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని గుర్తు చేశారు. కార్పొరేషన్ లో ఉన్న బడ్జెట్ తో పనులు ప్రారంభిస్తున్నామన్నారు. ఇందూరులో బీజేపీ గెలిచిందని నిధులు కేటాయించడం లేదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో మేయర్ ఉమారాణి, కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, చింతా ప్రసూన, పసునూరి రాము, మమత శివ, మాయావార్ సాయిలు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ స్టడీ సర్కిల్ విద్యార్థుల స్టైపెండ్ పెంపు

తెలంగాణా లోని చదువుకున్న నిరుద్యోగ యువత లో చాలామందికి కేంద్ర ప్రభుత్వంలో గానీ రాష్ట్ర ప్రభుత్వంలో గానీ ఉద్యోగాలు సాధించాలనేది ఒక చిరకాల స్వప్నం. ఆ స్వప్నాన్ని సాధించే దిశగా తెలంగాణ యువత చేస్తున్న ప్రయత్నాలను మరింత ప్రోత్సహించే విధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12 బీసీ స్టడీ సర్కిల్ లలో పోటీ పరీక్షల కు కోచింగ్ ను తీసుకుంటున్న విద్యార్థులకు అందించే స్టైపెండ్ మొత్తాన్ని పెంచామని, ఇది కాంగ్రెస్ నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారధ్యం లో నిరుద్యోగ యువతకు అందిస్తున్న ఆర్థిక చేయూత అని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు ఒక ప్రకటనలో తెలియచేసారు.రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 12 బీసీ స్టడీ సర్కిల్ లను నిర్వహిస్తున్నామని వీటి ద్వారా ప్రతి ఏటా దౌత్పాహిక యువతీయువకులకు మెరిట్ ప్రాతిపదికన పోటీ పరీక్షలకు సంబంధించిన ఉచిత కోచింగ్ సౌకర్యాన్ని అందిస్తున్నామని ఈ స్టడీ సర్కిల్ లలో కోచింగ్ తీసుకుంటున్న యువతీ యువకులకు ప్రభుత్వపరంగా అందజేసే స్టైపెండ్ ను గతంలో ఎన్నడూ లేనివిధంగా పెంచామని, ఇది నిరుద్యోగ యువతీ యువకులకు ఆర్థికపరమైన వెసులుబాటు ని, పోటీ పరీక్షల సన్నద్ధత కు సంబంధించిన పూర్తి సహకారాన్ని అందిస్తుందని కనుక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని యువత తమ కలల్ని నిజం చేసుకోవాలని ఆయన తెలియజేశారు.



ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ - 2026

హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్రాన్ని ఆటోమోటివ్, ఎలక్ట్రిక్ వెహికల్ (ఈవీ) రంగాల్లో అగ్రగామి పెట్టుబడి గమ్యస్థానంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ – 2026 సన్నాహాల్లో భాగంగా ఆటోమోటివ్, ఈవీ రంగాలకు సంబంధించి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసింది.రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారి అధ్యక్షతన ఏర్పాటైన ఈ కౌన్సిల్‌లో ఆటోమోటివ్, ఈవీ రంగాలకు చెందిన ప్రముఖ కంపెనీలు, పరిశ్రమల ప్రతినిధులు, కీలక వాటాదారులు సభ్యులుగా ఉండనున్నారు. ఇప్పటికే సుమారు 25 మంది ప్రతినిధులు కౌన్సిల్‌లో భాగస్వాములయ్యేందుకు అంగీకారం తెలిపారు.ఈ నేపథ్యంలో తెలంగాణ సచివాలయంలోని మినిస్టర్స్ కాన్ఫరెన్స్ హాల్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ గారి అధ్యక్షతన ఆటోమోటివ్, ఈవీ రంగం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ తొలి సమావేశాన్ని హైబ్రిడ్ విధానంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

పెట్టుబడులకు గ్లోబల్ హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే మా ప్రధాన ప్రాధాన్యత- మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్: పికో టెక్నాలజీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రధాన కార్యాలయాన్ని ూ×జూ ఫౌండర్ సీఈఓ జారోడ్ యస్టర్,ూ×జూ జి.సీతారాం,రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో కలిసి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు శుక్రవారం హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూతెలంగాణను అంతర్జాతీయ పెట్టుబడులకు గమ్యస్థానంగా, ప్రపంచ స్థాయి పారిశ్రామిక సంస్థలకు ఆకర్షణీయమైన కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులను తీసుకురావడంతో పాటు స్థానిక యువతకు నైపుణ్యానికి తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు తెలంగాణ వైపు చూసేలా రాష్ట్రంలో అనుకూలమైన పారిశ్రామిక వాతావరణాన్ని కల్పిస్తున్నామని పేర్కొన్నారు. పెట్టుబడిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సహకారం అందిస్తూ పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం కల్పిస్తున్నామని తెలిపారు. కొత్త సంస్థల రాకతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడమే కాకుండా యువతకు మెరుగైన భవిష్యత్తు అందుతుందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా గ్లోబల్ సమ్మిట్ పాలసీని తీసుకొచ్చామని, రాష్ట్ర పెట్టుబడుల సామర్థ్యాన్ని అంతర్జాతీయ స్థాయిలో చాటిచెప్పేందుకు ఈ కార్యక్రమం కీలక వేదికగా నిలిచిందని తెలిపారు. ఈ సారి డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్ వేదికగా ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సమ్మిట్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులు,పారిశ్రామిక దిగ్గజాలను తెలంగాణకు ఆహ్వానించి,రాష్ట్రంలో ఉన్న అపారమైన పెట్టుబడి అవకాశాలను పరిచయం చేసి పెట్టుబడులను ఆహ్వానించనున్నట్లు తెలిపారు.మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూతెలంగాణను పెట్టుబడుల,నూతన ఆవిష్కరణలకు,అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానానికి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తప్పవు

సిద్దిపేట ఆర్టీసీ డీఎం వ్యవహారశైలిపై విచారణకు ఆదేశించిన మంత్రి పొన్నం ప్రభాకర్సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ కార్మికులతో వ్యవహరించిన తీరుపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరా తీశారు.ప్రజా పాలన ప్రభుత్వంలో కార్మికుల సంక్షేమానికి, వారి ఆత్మగౌరవానికి అత్యంత ప్రాధాన్యత ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ఆర్టీసీ సంస్థ అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, వారిని గౌరవంగా చూడాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని పేర్కొన్నారు.సిద్దిపేట డీఎం స్థాయి అధికారి కుర్చీలో కూర్చొని ఉండగా, కార్మికులు కింద కూర్చొని మాట్లాడుతున్నట్లుగా ప్రచారంలోకి వచ్చిన అంశంపై మంత్రి తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనపై ఆర్టీసీ ఎండీతో మాట్లాడి పూర్తి స్థాయి విచారణ జరిపించాలని ఆదేశించారు.విచారణలో ఘటనకు బాధ్యులుగా తేలిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్టీసీ కార్మికుల ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా ఎవరూ వ్యవహరించకూడదని, అధికారులు కార్మికుల పట్ల గౌరవప్రదంగా, బాధ్యతాయుతంగా మెలగాలని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

ప్రజా వ్యతిరేక విధానాలపైనా రాజీలేని పోరాటాలు

జవహర్ నగర్ 3వ డివిజన్‌కు చెందిన అంబేద్కర్ నగర్‌లో జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కప్పల శ్రావణ్ కుమార్ పెద్ద ఎత్తున తమ అనుచరులతో కలిసి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ గారి సమక్షంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) లో చేరారు.



ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ గారు మాట్లాడుతూ కప్పల శ్రావణ్ కుమార్ వంటి క్రియాశీలక నాయకులు తమ అనుచరులతో బీజేపీలో చేరడం వల్ల జవహర్ నగర్ ప్రాంతంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మాత్రమేనని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలిచేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని భరోసా ఇచ్చారు.జవహర్ నగర్ చెత్త డంపింగ్ యార్డ్ వల్ల స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన ఆరోగ్య, పర్యావరణ సమస్యలపై తాము చేస్తున్న పోరాటంలో ప్రజలందరూ పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.స్థానిక సమస్యల పరిష్కారంలోను, ప్రజా వ్యతిరేక విధానాలపైనా రాజీలేని పోరాటాలు చేస్తామని, కొత్తగా పార్టీలో చేరిన వారికి సరైన గుర్తింపు, గౌరవం ఉంటాయని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.స్థానిక జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షుడు కలికోట కమలాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు ఏనుగు సుదర్శన్ రెడ్డి, నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, జిల్లా బిజెపి కార్యదర్శి గాలి సంపత్ యాదవ్, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి ముత్యం సుజాత, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మహేందర్ యాదవ్, జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడు రామ్ నాయక్, జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షురాలు రషీదా బేగం, మాజీ కార్పొరేటర్ పానుగంటి బాబు, సీనియర్ నాయకులు అశోక్ గౌడ్, సంతోష్ గుప్తా, నరేష్ యాదవ్, చంద్రపురి డివిజన్ బిజెపి అధ్యక్షుడు జోగారావు, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు మహేశ్వరి గౌడ్, గిరికత్తుల వెంకన్న, కీసర డివిజన్ బిజెపి అధ్యక్షుడు బాలరాజ్ యాదవ్, స్థానిక డివిజన్ ప్రధాన కార్యదర్శులు పుల్లూరి అనిల్, బొమ్మ యాదగిరి, వేపుల సన్నీ, నాయకులు కొరిపెల్లి దయాకర్, శాగ అనిల్, రాకేష్, సాయి కుమార్, శ్రీను ముదిరాజ్, మహిళా నాయకులు కూరగాయల స్వర్ణ, శ్యామల, భవాని తదితర పెద్ద సంఖ్యలో బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

1,135 మంది జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరణ

సింగరేణి భవన్,నవంబర్ 06, 2026

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క ఇటీవల కోల్ బెల్ట్ ప్రజా ప్రతినిధుల సమావేశంలో ఇచ్చిన హామీ మేరకు సింగరేణిలో బదిలీ వర్కర్ లేదా జనరల్ అసిస్టెంట్ ట్రైనీలుగా పనిచేస్తున్న దాదాపు 1,135 మంది కార్మికులను జనరల్ అసిస్టెంట్ లుగా క్రమబద్ధీకరణ చేయడానికి సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు రెండు నుంచి మూడు సంవత్సరాలకు పైగా వేచి చూస్తున్న కార్మికులకు ఇది గొప్ప శుభవార్త.

2025 డిసెంబర్ 31వ తేదీ నాటికన్నా ముందు ఉద్యోగంలో చేరి బదిలీ వర్కర్ లేదా జనరల్ అసిస్టెంట్ ట్రైనీలుగా పని చేస్తున్న కార్మికులకు ఇది వర్తిస్తుంది. 2025 డిసెంబర్ 31 వ తేదీ మరియు అంతకుముందు ఏ క్యాలెండర్ సంవత్సరంలోనైనా సరే భూగర్భ విభాగంలో పనిచేసిన వారైతే 190 పని దినాలు, ఓపెన్ కాస్ట్ గనులు లేదా బయట విభాగాల్లో పనిచేసిన వారైతే 240 పని దినాలు పూర్తి చేసి ఉన్నవారికి మాత్రమే ఈ అవకాశం వర్తిస్తుంది.సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశంపై జనరల్ మేనేజర్ (పర్సనల్) ఇండస్ట్రియల్ రిలేషన్స్ అండ్ పర్సనల్ మేనేజ్మెంట్ విభాగం సర్కులర్ ను విడుదల చేసింది. ఆయా ఏరియాలలో పనిచేస్తున్న అర్హుల జాబితాలను ఈ నెల 23వ తేదీ లోగా సమర్పించాలని ఏరియా జీఎంలను యాజమాన్యం కోరింది. అర్హుల జాబితాలోని ఉద్యోగులను 2026 సెప్టెంబర్ 1వ తేదీ నుండి క్రమబద్ధీకరిస్తారు.గతంలో బదిలీ వర్కర్ లేదా బదిలీ ఫిల్లర్ నుండి జనరల్ మజ్దూర్గా క్రమబద్ధీకరణ జరపడానికి కొంత నిరీక్షించాల్సి వస్తుండేది, అయితే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఈ క్రమబద్ధీకరణ విధానాన్ని ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ వస్తున్నారు. దీనిపై కార్మిక వర్గం తమహర్షం ప్రకటిస్తోంది. గైర్హాజరు లేకుండా క్రమశిక్షణతో పని చేస్తే మంచి ఫలితాలు ఎటువంటి గైర్హాజరు లేకుండా క్రమశిక్షణతో విధులు నిర్వహించిన బదిలీ వర్కర్ లు లేదాజనరల్ అసిస్టెంట్ ట్రైనీలను జనరల్ అసిస్టెంట్ లుగా క్రమబద్ధీకరణ పొందుతారని, ఇదేవిధంగా ఇతరులు కూడా ప్రతి దినం విధులకు హాజరైతే మంచి ఉత్పాదకత పెరగడంతోపాటు కంపెనీ సంక్షేమ ఫలాలు మరిన్ని అందుకోవడానికి అవకాశం ఉంటుందని యాజమాన్యం తెలియజేసింది.

ఇప్పటికీ సింగిల్‌గానే ఉన్నా..

మంచి భాగస్వామి కోసం ఎదురుచూస్తున్నా: రేఖ వేదవ్యాస్



హైదరాబాద్, నవంబరు 5):

తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన నటి రేఖ వేదవ్యాస్ తన వ్యక్తిగత జీవితం, వివాహం, ప్రేమ సంబంధాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె.. ఇప్పటికీ ఒంటరిగానే ఉన్నానని, తనను నిజంగా ప్రేమించే మంచి జీవిత భాగస్వామి కోసం ఎదురుచూస్తున్నానని తెలిపారు. బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌తో పోలుస్తూ, చివరికి తామిద్దరమే ఒంటరిగా మిగిలిపోతామేమోనని సరదాగా వ్యాఖ్యానించారు. తనకు ఎంతోమంది అభిమానులు ఉన్నప్పటికీ, మనసుకు నచ్చే వ్యక్తి దొరకడం కష్టంగా మారిందన్నారు. అందం కంటే మంచి మనసుకే ప్రాధాన్యత తనకు కాబోయే భర్త ఎలా ఉండాలనే విషయంలో గతంలో ఎన్నో ఆలోచనలు ఉండేవని రేఖ తెలిపారు. చిన్నతనంలో వంద అంశాలతో కూడిన జాబితా తయారు చేసుకునేదాన్నని, ఇప్పుడు అలాంటి పట్టింపులేమీ లేవని చెప్పారు.



భారీ అంచనాలను అందుకున్న 'రామాయణం'!

హైదరాబాద్, నవంబరు 5):

భారతీయ సినిమా చరిత్రలోనే అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న చిత్రాల్లో ఒకటిగా 'రామాయణం'పై మొదటి నుంచీ భారీ అంచనాలు నెలకొన్నాయి. నితేశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఇతిహాస గాథలో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయిపల్లవి సీతగా, యశ్ రావణుడిగా నటిస్తుండటంతో ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ప్రచార చిత్రాలు కూడా సినిమాపై అంచనాలను పెంచాయి. రెండు భాగాలుగా రూపొందుతున్న ఈ చిత్రంలోని తొలి భాగం నవంబరు 5న ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. మరి ఈ సినిమా ప్రేక్షకుల అంచనాలను ఎంతవరకు అందుకుంది? గతంలో వచ్చిన 'ఆదిపురుష్'తో పోలిస్తే ఎలాంటి అనుభూతిని ఇచ్చింది? తెలుసుకుందాం. కథేంటి? రామాయణం గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. తరతరాలుగా భారతీయుల మనసుల్లో నిలిచిపోయిన ఇతిహాసమిది.

వ్యక్తిగత జీవితంపై వచ్చిన వార్తలు బాధించాయి: నటి ప్రేమ

హైదరాబాద్, నవంబరు 5):



తెలుగు, కన్నడ చిత్ర పరిశ్రమల్లో కథానాయికగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి ప్రేమ తన సినీ ప్రయాణం, వ్యక్తిగత జీవితం, వృత్తిపరమైన అనుభవాల గురించి ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఇప్పటికీ తన అందం, అభినయంతో అభిమానులను ఆకట్టుకుంటున్న ఆమె.. కెరీర్ ఆరంభంలో ఎదుర్కొన్న ఇబ్బందుల నుంచి వ్యక్తిగత జీవితంపై వచ్చిన వార్తల వరకు పలు అంశాలపై స్పందించారు. తెలుగు నేర్చుకోవడానికి ఎంతో కష్టపడ్డ 1995లో విడుదలైన 'ధర్మచక్రం' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ప్రేమ.. దాదాపు రెండు దశాబ్దాల పాటు తెలుగు, కన్నడ చిత్ర పరిశ్రమల్లో అగ్ర కథానాయికగా కొనసాగారు. సినీ నేపథ్యం లేకుండా పరిశ్రమలోకి అడుగుపెట్టిన తనకు మొదట్లో ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యాయని చెప్పారు.



తండ్రితో భార్యగా.. కొడుకుతో ప్రేయసిగా!

హైదరాబాద్, నవంబరు 5):

సినీ రంగంలో కొందరు నటీనటుల కెరీర్‌లో చోటుచేసుకునే ఆసక్తికర సంఘటనలు అభిమానులను ఆశ్చర్యపరుస్తుంటాయి. అలాంటి అరుదైన విషయమే బాలీవుడ్ నటి మాధురీ దీక్షిత్ విషయంలో జరిగింది. ఒకే కుటుంబానికి చెందిన తండ్రి, కుమారుడితో వేర్వేరు చిత్రాల్లో నటించిన ఆమె, ఒక సినిమాలో తండ్రికి భార్యగా.. మరో సినిమాలో కుమారుడికి ప్రేయసిగా కనిపించారు. 90వ దశకంలో అగ్ర కథానాయికగా వెలుగొందిన మాధురీ కెరీర్‌లో ఇది ప్రత్యేకమైన విశేషంగా నిలిచింది. వినోద్ ఖన్నాకు భార్యగా.. 1988లో విడుదలైన 'దయవాన్' చిత్రంలో మాధురీ దీక్షిత్ ప్రముఖ నటుడు వినోద్ ఖన్నా సరసన నటించారు. ఈ సినిమాలో ఆమె ఆయన భార్య పాత్రను పోషించారు. అప్పట్లో ఈ చిత్రం ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. మరోవైపు, 'మదర్ ఇండియా' సినిమాలో నర్గీస్ సునీల్ దత్‌కు తల్లిగా నటించిన తర్వాత వారిద్దరూ వివాహం చేసుకున్న విషయం కూడా సినీ చరిత్రలో ఆసక్తికర ఘట్టంగా నిలిచింది. అక్షయ్ ఖన్నాతో ప్రేమకథ 'దయవాన్' విడుదలైన తొమ్మిదేళ్ల తర్వాత మాధురీ మరోసారి ఖన్నా కుటుంబానికి చెందిన నటుడితో తెరను పంచుకున్నారు. 1997లో విడుదలైన 'మొహబ్బత్' చిత్రంలో వినోద్ ఖన్నా కుమారుడు అక్షయ్ ఖన్నా సరసన కథానాయికగా నటించారు. ఈ సినిమాలో వారిద్దరి మధ్య ప్రేమ సన్నివేశాలు కూడా ఉన్నాయి.



నానితో నటించాలని ఉంది..

కన్నడ భామ రుక్మిణి వసంత్ ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో వరుస అవకాశాలతో దూసుకుపోతున్నారు. అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ తక్కువ సమయంలోనే ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ముఖ్యంగా 'సప్త సాగరదాచే ఎల్లో' చిత్రంలో ప్రియ పాత్రతో ఆమెకు మంచి పేరు వచ్చింది. తెలుగులో 'సప్త సాగరాలు దాటి' పేరుతో విడుదలైన ఈ సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు కూడా చేరువయ్యారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలుగు హీరోల గురించి మాట్లాడుతూ తన మనసులోని కోరికను బయటపెట్టారు. 'కాంతార'తో మరింత గుర్తింపు రిషబ్ శెట్టి దర్శకత్వంలో వచ్చిన 'కాంతార చాప్టర్ 1'లో రుక్మిణి వసంత్ నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. ఈ చిత్రంతో ఆమెకు మరింత గుర్తింపు లభించింది. ప్రస్తుతం భారీ చిత్రాల్లో అవకాశాలు అందుకుంటూ బిజీగా ఉన్నారు. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కలయికలో తెరకెక్కుతున్న 'డ్రాగన్' చిత్రంలోనూ ఆమె నటిస్తున్నారు. ఈ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువ కావాలని చూస్తున్నారు. నాని నటన అంటే ఎంతో ఇష్టం ఇటీవల ఓ ఇంటర్వ్యూలో రుక్మిణి వసంత్‌ను తెలుగు చిత్ర పరిశ్రమలో మీకు ఇష్టమైన హీరో ఎవరు? ఎవరితో కలిసి నటించాలని కోరుకుంటున్నారు? అని ప్రశ్నించారు. దీనికి ఆమె ఏమాత్రం ఆలోచించకుండా సహజ నటనతో ఆకట్టుకునే నాని పేరు చెప్పారు.



ఓటీటీలోకి ముహమ్మద్ అలీ జీవితకథ 'ది గ్రేటెస్ట్'!

హైదరాబాద్, నవంబరు 5):

ప్రపంచ బాక్సింగ్ చరిత్రలో చెరగని ముద్ర వేసిన దిగ్గజ క్రీడాకారుడు ముహమ్మద్ అలీ జీవితం ఆధారంగా రూపొందిన వెబ్ సిరీస్ 'ది గ్రేటెస్ట్' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో నవంబరు 4 నుంచి ఈ సిరీస్ ప్రసారమవుతోంది. మొత్తం ఎనిమిది భాగాలను ఒకేసారి అందుబాటులోకి తీసుకొచ్చారు. అలీ అభిమానులతో పాటు క్రీడా కథాంశాలను ఇష్టపడే ప్రేక్షకుల్లో ఈ సిరీస్‌పై ఆసక్తి నెలకొంది. ముహమ్మద్ అలీగా జాలెన్ బెస్ట్‌ముహమ్మద్ అలీ వంటి ప్రపంచ ప్రఖ్యాత వ్యక్తి పాత్రను తెరపై ఆవిష్కరించడం నటులకు పెద్ద సవాలే. ఈ సిరీస్‌లో యువ క్యాసియస్ క్లేగా, ఆ తర్వాత ముహమ్మద్ అలీగా నటుడు జాలెన్ బెస్ట్ కనిపించారు. అలీ వ్యక్తిత్వం, హావభావాలు, బాక్సింగ్ శైలిని ప్రతిబింబించేలా ఆయన పాత్రను రూపొందించారు. ఈ పాత్రలో జాలెన్ బెస్ట్ నటనకు సినీ విమర్శకుల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయి. రింగ్ వెలుపలి జీవితానికీ ప్రాధాన్యంఈ సిరీస్ కేవలం బాక్సింగ్ పోటీలు, విజయాలు, రికార్డులకే పరిమితం కాలేదు. అలీ వ్యక్తిగత జీవితం, కుటుంబ అనుబంధాలు, ఎదుర్కొన్న సవాళ్లు, పౌర హక్కుల కోసం సాగించిన పోరాటాలను కూడా ఇందులో చూపించారు. ఒక క్రీడాకారుడిగా ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందిన వ్యక్తి వెనుక ఉన్న మనిషిని, ఆయన కుటుంబ జీవితంలోని వివిధ కోణాలను ఆవిష్కరించడంపై కథనం దృష్టి పెట్టింది. మైఖేల్ బి. జోర్డాన్ నిర్మాణ భాగస్వామ్యంహాలీవుడ్ నటుడు మైఖేల్ బి. జోర్డాన్‌కు చెందిన ఔట్‌లైయర్ సొసైటీ ఈ సిరీస్ నిర్మాణంలో భాగస్వామిగా ఉంది.